# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



బుధవారం 04
సెప్టెంబర్ 2024, పేజీలు 08


### ప్రజలకు వైద్యం అందించడంలో

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్**

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

తాళ్లగురజాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన డాక్టర్ హరీష్ రాజ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



మాట్లాడారు. మంచిర్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవల పైన సమీక్ష చేయడం జరిగినది.కీటక జనిత వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గునియాలాంటి ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలు అదేవిధంగా కలుషిత నీటితో వచ్చే వ్యాధుల పైన సమీక్ష చేసి తగు సూచనలు జారీ చేయడం ..మిగితా..2లో

### భారీ వర్షాలు,వరదలతో

## సమస్యలను ఎదుర్కొంటున్న జిఎన్ఆర్ కాలనీ ప్రజలు

**- అన్ని విధాలుగా ప్రజలకు అండగా ఉంటాము**

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**నిర్మల్ సెప్టెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

భారీ వర్షాలు, వరదలతో సమస్యలను ఎదుర్కొంటున్న జిఎన్ఆర్ కాలనీ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో పట్టణంలోని జిఎన్ఆర్ కాలనీలో స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలలతో కలిసి మంత్రి పర్యటించారు.భారీ వర్షాల నేపథ్యంలో వరద నీటి వలన ఏర్పడుతున్న ఇబ్బందులను కాలనీ ప్రజలు మంత్రికి వివరించారు. స్వర్ణ ప్రాజెక్టు కింద చెక్ డ్యామ్ నిర్మాణం, స్థానికంగా ఉన్న నాళాల ఆక్రమణ కారణంగా వరద నీరు సక్రమంగా ప్రవహించక నీరు కాలనీలోకి చేరుతుందని స్థానికులు మంత్రికి తెలిపారు. చెక్ డ్యామ్ వలన ప్రతి సంవత్సరం పంట పొలాల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో నిర్మల్ సమీప గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు



మిగితా 2లో

తెలిపారు.చెక్ డ్యామ్ నిర్మాణాన్ని కుదించి,నాళా ప్రవాహ సామర్థ్యాన్ని పెంచి తద్వారా వరద నీటిని నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన రహదారి నుంచి కాలనీలోనికి సరైన రోడ్డు సదుపాయం లేకపోవడం వల్ల వర్షాలు కురిసినప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారులకు అందించాలి

**- జాతీయ షెడ్యూల్డ్ కులాల**

**కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, 03 సెప్టెంబరు ,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం షెడ్యూల్ కులాల కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన షెడ్యూల్డ్ కులాల వారికి సత్వరమే అందించేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్.పి. డి.వి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, రీసెర్చ్ సభ్యులు వరప్రసాద్, జిల్లా అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు లతో కలిసి షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు, బాధితులకు సత్వర న్యాయం, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి ఇతర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాల ద్వారా కృషి చేస్తుందని, ఈ క్రమంలో అర్హత గల ప్రతి షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారుడికి పథకాల ఫలాలు, సత్వర న్యాయం అందేలా కృషి చేయాలని అన్నారు. ఆర్టికల్ 338 ప్రకారం రాజ్యాంగబద్ధమైన కమిషన్ ద్వారా షెడ్యూల్డ్ కులాల కుటుంబాల సంక్షేమం కోసం కమిషన్ కృషి చేస్తుందని అన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలలో జనాభా దామాషా ప్రకారం సంక్షేమ ఫలాలు అందించాలని, వారి అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. అట్రాసిటీ కేసులలో పోలీస్ అధికారులు





రాజకీయ ఒత్తిడులకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. పరిశ్రమల శాఖ పరిధిలో అర్హులైన షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతకు ప్రోత్సాహకం అందించాలని, చిన్న తరహా పరిశ్రమల స్థాపన కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పడాలని, లబ్ధిదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీని పూర్తిస్థాయిలో అందే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఎస్. సి., ఎస్. టి. నిరుద్యోగ యువత కొరకు ఉద్యోగాలలో ఖాళీగా ఉన్న పోస్టులను బ్యాక్ లాగ్ క్రింద భర్తీకి చర్యలు తీసుకోవాలని, ఉద్యోగాల కొరకు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే షెడ్యూల్డ్ కులాల వారి కోసం స్థానికంగానే శిక్షణ కేంద్రాలు, స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థుల కొరకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని, ఉద్యోగులకు లభించే పదోన్నతులపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం రావలసిన హక్కులను వారికి చెందే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. మిగితా 7 లో

## కనువిందు చేస్తున్న అందాల ఆరబోత

**పల్సి కే అందాలు కాశ్మీరున్న తలపిస్తున్నాయి. ఓ పక్కన వరుణుడి తాండవం మరో పక్క మైమరిపించే అందాలు చుట్టూ అడవి మధ్యలో వాగు పక్కనే గుట్ట గుట్టపై వెళ్లడానికి రోడ్డు దాచుట్టు వెళ్తుంటే ప్రకృతి ఒడిలో ఉయ్యాల ఊగినట్టే ఉంటుంది**

**తలమడుగు సెప్టెంబర్ 3 సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా అడవుల్లో ప్రకృతి అందాలు చూపరులను కట్టి




పడేస్తున్నాయి. ఈ అందాలను ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ తన కెమెరాలో బంధించాడు. జిల్లాలో విస్తారంగా ఉన్న అడవులు వర్షాలకు పచ్చదనంతో కనువిందు చేస్తున్నాయి. అందులో భాగంగానే తలమడుగు మండలంలోని ఆదివాసి తాండాల మధ్యలో గల కొండా కోణల కనువింపైన దట్టమైన అడవుల మధ్య ఉన్న పల్సి కే గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న కొండలు లోయలు అచ్చం కాశ్మీరు లోయలను తలపిస్తుందడం విశేషం. కొండల మధ్య ఉన్న చెరువులో నిండు కుండల మారి ప్రవహిస్తుంది. ఆకాశంలో నల్లటి కారు మబ్బులతో చిమ్మ చీకట్లు కమ్ముకుని వర్షపు నీటి బిందువులతో పొగల రూపంలో పరుగులు పెడుతున్న ప్రకృతి అందాలు మైమరపింప జేస్తున్నాయి.



సూర్య

బుధవారం 04 సెప్టెంబర్ 2024

### భారీ వర్షాలు, వరదలతో

# సమస్యలను ఎదుర్కొంటున్న జిఎన్ఆర్ కాలనీ ప్రజలు

**- అన్ని విధాలుగా ప్రజలకు అండగా ఉంటాము**

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**మొదటి పేజీ తరువాయి...**

అనంతరం మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలు వరదలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్న కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధైర్యపడవద్దని, ప్రభుత్వం ప్రజలకు, రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. కాలనీవాసుల సమస్యలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి సాంకేతిక నిపుణులతో చర్చించి నివేదికను సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతుల సహకారం అవసరమని తెలిపారు. జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పి స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. భారీ వర్షాల హెచ్చరికలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా కాలనీ ప్రజలను ప్రజలను పునరావాస కేంద్రానికి తరలించిన జిల్లా అధికార యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు. గత కొన్ని సంవత్సరాలుగా వరదల కారణంగా కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న నష్టాలు, సమస్యలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రి తిలకించారు.

అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి జిఎన్ఆర్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించారు. గత కొన్నేళ్లుగా వర్షాకాలం వరదల వలన కాలనీవాసులు, నిర్మల్ చుట్టుపక్కల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారి సమస్యను పరిష్కరించాలన్నారు. నిర్మల్ పట్టణంలో వరద నీటి సమస్య పరిష్కారానికై ముఖ్యమంత్రిని కలవనున్నట్లు తెలిపారు. కాలనీ వాసులు, రైతుల సమస్యల పరిష్కారానికి తాము అన్ని విధాలుగా ప్రభుత్వానికి సహకరిస్తామని తెలియజేశారు.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉంటూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు. జిఎన్ఆర్ కాలనీలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పలుమార్లు పర్యటించి పరిస్థితులను గమనిస్తూ కాలనీవాసులతో మాట్లాడి సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. కాలనీవాసులు వరదల వలన ఇబ్బందులకు గురికావద్దనే ఉద్దేశ్యంతో ముందస్తుగా వారిని తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. వారి సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా తగు చర్యలు తీసుకుంటుందని మంత్రికి వివరించారు. గత మూడు రోజులుగా పలు శాఖల అధికారులంతా వారి కేంద్ర కార్యాలయాల్లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. భారీ వర్షాల వల్ల ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల నుంచి పలు ఫిర్యాదులు అందాయని, అధికార యంత్రాంగం వెంటనే స్పందించి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించిందని తెలిపారు. మండల కేంద్రాల్లోనూ ఫిర్యాదుల







విభాగాలను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను తీరుస్తున్నామని మంత్రికి వివరించారు. జిల్లాలో గత మూడు రోజులుగా ఇప్పటివరకు సగటున 91 మి.మి.ల వర్షపాతం నమోదయ్యిందన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క భారీ వర్షాలపై అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు అందజేస్తున్నారని, వారి సూచనల మేరకు జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా వర్షాకాలం ప్రారంభానికి మునుపే కడెం ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేయించి వరదల వల్ల ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రాజెక్టుకు వచ్చి చేరుతున్న వరద నీటిని ప్రాజెక్టు అధికారులంతా నిరంతరం పర్యవేక్షిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా గేట్ల ద్వారా నీటిని కిందకి వదలడం జరిగిందన్నారు. దీంతో కడెం పరిసర ప్రాంత ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. స్వర్ణ, గడ్డెన్న ప్రాజెక్టులను పర్యవేక్షిస్తూ ఎటువంటి నష్టాలు కలగకుండా నియంత్రించగలిగామన్నారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జ్ లు, డ్రైనేజీలు, నష్టపోయిన పంట వివరాలకు సంబంధించి నివేదికలను రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు అంచనా వేసి నివేదికలు రూపొందిస్తారని తెలిపారు. భారీ వరదల వలన దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. సీజినల్ వ్యాధులు వ్యాపించకుండా నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, డిఎస్పి గంగారెడ్డి, మునిసిపల్ కమిషనర్ రాజు, తహసిల్దార్ రాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాలనీవాసులు, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు వైద్యం అందించడంలో

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్**

మొదటి పేజీ తరువాయి..

జరిగినది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి. ఉప కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి. అన్ని రకాల మందులు ఆశా కార్యకర్త వరకు చేరుకోవాలి, ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలి, గ్రామాలలో గ్రామపంచాయతీ పంచాయతీరాజ్ మున్సిపల్, విద్యాశాఖ ఐ సి డి ఎస్ సమన్వయంతో పని చేయాలి. పీఏసీలో కానీ మండలంలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ రెడీగా ఉండాలి, డెంగ్యూ మలేరియా ఆర్డిట్లు అందుబాటులో ఉంచుకోవాలి.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఉపకేంద్రములకు రోజువారిగా మాట్లాడాలి,



అదేవిధంగా పర్యవేక్షకులకు ఉప కేంద్రంలో కేటాయించాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాళ్ల గురజాలలో రూములలో మందులు ఉండడం ఇతర డబ్బాలు ఉండడం చూసి రేపటి వరకు అన్ని శుభ్రం చేయాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్



నాయక్ ఉపవైద్యాధికారి, డాక్టర్ అనిల్ కుమార్ ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ యువాంజలి మెడికల్ ఆఫీసర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. వైద్య సిబ్బంది గానీ వైద్యులు గాని వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

## అంతర్ రాష్ట్ర రాకపోకలకు అంతరాయం

**సిర్పూర్ (టి) సెప్టెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

మహారాష్ట్రలో ప్రాజెక్టుల గేట్లు ఎత్తి వేయడం వల్ల పెనుగంగా ఉధృతంగా ప్రవహిస్తుంది, పెన్ గంగాలో నీటి ప్రవాహం పెరుగుతుండడంతో గురువారం రాత్రి వరకు వెంకటరావుపేట సమీపంలోని బ్రిడ్జి పై నుండి నీళ్లు ప్రవహించే విధంగా నేటి ఉదృత కొనసాగుతుంది, సమీపంలోని మహారాష్ట్రకు వెంకటరావుపేట్ బ్రిడ్జి నుండి రాకపోకలు నిలిచిపోనున్నాయి, సిర్పూర్ టి మండలంలోని హుడికిలి సమీపంలో సైతం పెన్గంగా ఉధృత ప్రవాహానికి బ్యాక్ వాటర్ నిలిచిపోయే సూచనలు కనిపించి ఉండడంతో. జక్కాపూర్ మాకిడి తోపాటు మహారాష్ట్రకు వెళ్లే రహదారి లో సైతం రాకపోకలు నిలిచిపోనున్నాయి. సిర్పూర్ ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో వెంకట్రావుపేట బ్రిడ్జి వద్ద బందోబస్తు నిర్వహించి పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు సూచనలు తెలియజేస్తున్నారు గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో నీటి ఉదృతం పెరగడంతో ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిస్థితులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. అత్యవసరాలు ఉంటేనే బయటికి రావలసిందిగా వారు సూచించారు.









## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**- ఆరుగురు పై కేసు నమోదు.**

**సిర్పూర్ (టి) సెప్టెంబర్ 3,సూర్య మేజర్ న్యూస్:**

సిర్పూర్(టి) మండలం పారిగాం గ్రామ సమీపంలో పేకాట స్థావరం పై సిర్పూర్ ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి, ఆరుగురు వ్యక్తులను, అదుపులోకి తీసుకొన్నారు,వారి వద్దనుండి 17 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కోడి పందాల పోటీలు పేకాట ఆడుతున్న సమాచారాలు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కమలాకర్ సూచించారు



# మాదక ద్రవ్యాలు సేవించి పట్టుబడుతే 6 నెలల వరకు జైలు శిక్ష

**- రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్**

**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 3,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పట్టణంలోని చున్నం బట్టి వాడలోని ఆనంద నిలయం ఆశ్రమం లో గంజాయి కేసులో పట్టుబడ్డ నిందితులకు, గంజాయికి అలవాటైన వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారిలో సత్ప్రవర్తన కలిగించాలని సదుద్దేశంతో వారితో ఆనంద నిలయంలో చెట్లు నాటించడం,ఆశ్రమంను పరిశుభ్రంగా ఉండేలా వారితో శ్రమ దానం చేయించడం జరుగుతుంది అని,గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారు ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని,లేదంటే పీడీయాక్ట్ తప్పదని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్





అన్నారు అన్నారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ యువతను చెడు వ్యాసనాల బారి నుండి కాపాడుటకు పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకుంటుందని,మంచిర్యాల జోన్ పరిధిలో గంజాయి రవాణా,అమ్మకాలు జరుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గంజాయి అమ్మినా,సరఫరా,సాగు చేసినా కఠిన చర్యలు తప్పవని కేసులు నమోదు చేసి వారి పై నిరంతర నిఘా ఉంచుటకు షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుంది అని,పిడి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు.గంజాయి యుక్తవయస్సులో సేవించి దానికి అలవాటు పడి మీ యొక్క భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు.ఒక్క సారి గంజాయికి, డ్రగ్స్ కి అలవాటు పడితే ఆర్థికంగా నష్ట పోతారని,ఆరోగ్యం చెడి పోతుందని అన్నారు.మాదక ద్రవ్యాలు సేవించి పట్టుబడుతే 6 నెలల వరకు జైలు శిక్ష ఉంటుందని గుర్తు చేశారు.ఇలాంటి వ్యక్తులపై చట్ట పరంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.గంజాయిని సేవించే వారిపై చర్యలు తప్పవని,ఎవరైన గంజాయి విక్రయాలు చేస్తున్నట్లు,సేవిస్తున్నట్లు సమాచారం వుంటే తక్షణమే పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656597 కు,స్థానిక పోలీస్ లకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని సీపీ తెలియజేసారు.ఆనంద నిలయంలోని అనాథ పిల్లలకు,వృద్ధులకు పండ్లు,బట్టలు, అందచేశారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల డిసిపి భాస్కర్,అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు,మంచిర్యాల ఏసిపి ఆర్. ప్రకాష్,స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు,బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,మంచిర్యాల జోన్ పరిధిలోని సిఐలు ఎస్సైలు,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో పొలాల అమావాస్య పండగ

**కడెం,సెప్టెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో మంగళ వారం పొలాల అమావాస్య పండగను గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో



జరుపుకున్నారు. రైతులకు చేదోడువాదోడుగా వుండే బసవన్నాలను పొలాల అమావాస్య ను పురస్కరించుకుని ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద గ్రామ ప్రజలు ఏకమై పండగను జరుపుకున్నారు. మహిళలు నృత్యాలు చేస్తూ , అలరించారు. ఇందులో గ్రామస్తులు, పెద్దలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## నేడు ఏజెన్సీ ప్రాంతంలో సంపూర్ణంగా బంద్ పాటించాలి

**జైనూర్ సెప్టెంబర్03 సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో ఆదివాసీ, యువకులు నాయకులు, పెద్ద ఎత్తున నిరసన ధర్నా చేపట్టారు.ఏజెన్సీలో ఆదివాసీ మహిళ పై అత్యాచారం చేసి అనంతరం హత్య చేయడానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. మక్దూం అనే వ్యక్తి ఆదివాసీ మహిళను పెళ్లి చేసుకోని.మరో ఆదివాసీ మహిళను ఆటోలో ఎక్కించుకొని చెట్ల పొదల్లో అత్యాచారం చేసి హత్య చేయడానికి ప్రయత్నించడంతో బాధిత మహిళ కేకలు వేసింది. దీంతో పలువురు ఆదివాసీ నాయకులు కాపాడారు. ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. రేపు ఏజెన్సీ ప్రాంతంలో సంపూర్ణంగా బంద్ పాటించాలని ఆదివాసీ నాయకులు పిలుపునిచ్చారు.

## భవాని జాతరకు తరలివచ్చిన భక్త జనం

**వాంకిడి సెప్టెంబర్ 3.సూర్య మేజర్ న్యూస్**

ప్రతీ ఏడాది పొలాల అమావాస్య మరుసటి రోజు ‘బడగా పండుగను పురస్కరించుకుని జరుపుకునే భవాని మాత జాతరకు భక్తులు భారీగా తరలివచ్చారు. మండలంలోని సరాండి గ్రామ



సమీపంలో నిర్వహించే ఈ జాతరకు సమీప గ్రామాల ప్రజలతో పాటు ఆసిఫాబాద్, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు. గుట్టపై వెలిసిన భవాని మాతను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాతర భక్తులతో రద్దీగ మారింది. వర్షానికి తోడు గుట్ట వరకు సరైన రహదారి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఎస్సై ప్రశాంత్ అధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు చేపట్టారు.

మాట నిలబెట్టుకున్న

## ఎమ్మెల్యే అభిమాని

**- వినాయక విగ్రహానికి రూ.50వేలు అందజేత**

**ముధోల్:03సెప్టెంబర్,సూర్య మేజర్ న్యూస్**

విఘ్నేశ్వరునికి ఎమ్మెల్యే ప వార్ రా మారావు పటేల్ అభిమాని తా టివార్ రమేష్ కోరిన మొక్కు తీరడంతో రూ.50 వేల చెక్కును యూత్ సభ్య లకు మంగళవారం కుటుంబ సభ్యుల తో కలిసి అందజేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో రమేష్ బీజేపీ పార్టీ ఇంచార్జీగా చురుకుగా పని చేసి, బీజేపీ ఎమ్మె ల్యే అభ్యర్థిగా పవార్ రామారావు ప టేల్ గెలిస్తే వినాయక విగ్రహాన్ని అంద జేస్తానని తెలిపారు.దింతో ఎమ్మెల్యేగా పవర్ రామారావు పటేల్ అఖండ విజయం సాధించడంతో మండల కేం ద్రానికి చెందిన తాటివార్ రమేష్ అ ఖండ బ్రహ్మచారి చైతన్య యూత్ మండలి సభ్యులకు రూ .50 వేల చెక్కును అందజేసి మాట నిలబెట్టుకున్నాడు. 14 సంవత్సరాలు చైతన్య యూత్ అ ధ్యక్షునిగా తాటివార్ రమేష్ ,స్వ చ్ఛం ద సంస్థల్లో, పలు సేవ కార్యక్రమాలు చేసినట్లు యూత్ అధ్య క్షులు దప్పుల్ సాయి యాదవ్ తెలిపా రు.ఈ కార్యక్ర మంలో మాజీ చైతన్య సభ్యులు వెంక టేష్ గౌడ్,డాంగే గోపి పటేల్, యూత్ సభ్యులు మేకల సా యి,చందు సింగ్, తాటివార్ సంజు,జంబుల రాజు,సా యి,బుషో ల్ల సాయి తదితరు లున్నారు.



## పేకాట రాయుళ్ల అరెస్ట్

**వాంకిడి సెప్టెంబర్ 3.సూర్య మేజర్ న్యూస్.**

పేకాట ఆడుతూ పట్టుబడిన 6 గురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. మండలంలోని ఖమాన గ్రామానికి చెందిన లోబడే బాపురావు. మస్నే సంతోష్, మస్నే తుకారాం, ఆదె అనిల్. బామ్నే రాఘవ, బండె చంద్రశేఖర్ అనే వ్యక్తులు గ్రామ శివారులో స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని పేకాట ఆడుతుండగా దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.3200 స్వాధీనం చేసుకుని ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## వరద నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం

**- త్వరలో ధనూర్ రోడ్డు, కల్వర్టులకు మరమ్మత్తులు చేయిస్తాం**

**- బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి**

**బోథ్, సెప్టెంబర్ 3,సూర్య మేజర్ న్యూస్**

భారీ వర్షాల వల్ల నది పరివాహక ప్రాంతాల్లో పంట నష్టం జరిగితే తక్షణమే వ్యవసాయ అధికారుల దగ్గరికి వెళ్లి నష్టపోయిన రైతు నష్టపోయిన పంట వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు.బోథ్ మండలంలోని ధన్నూర్ బి వాగు ప్రవాహానికి కోతకు గురైన కల్వర్టులను, రోడ్డును పరిశీలించారు చరవాణి ద్వారా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య తీవ్రతను తెలిపిన వెంటనే వర్షాలు తగ్గుముఖం పట్టగానే నూతన కల్వర్టుల మంజూరు, రెండు లక్షల రూపాయలతో మరమ్మత్తు పనులు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పిఎసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్మ వినయ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాళ్ల ఇంద్రారెడ్డి, మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ అబుద్, నితిన్, సోయల్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య

బుధవారం 04 సెప్టెంబర్ 2024

### గణపతి ఉత్సవ వేడుకలు

## ప్రశాంతంగా జరిగేలా సహకరించండి

**- ఖానాపూర్ పట్టణ ఎస్సై లింబాద్రి**

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్‌లో గల సి.ఎం రావ్ ఫంక్షన్ హాల్‌లో ఖానాపూర్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో మంగళ వారం శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పండగల నేపథ్యంలో పాటించవలసిన జాగ్రత్తలు,తదితర అంశాలపై శాంతి కమిటీ సభ్యులతో పోలీసు వారు చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సై లింబాద్రి మాట్లాడుతూ గణేష్ ఉత్సవవేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వినాయక చవితి ప్రతిష్ఠాపన ఉత్సవాలను ప్రశాంతంగా అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని అన్నారు. అలాగే నిమజ్జనం రోజున ఎటువంటి సంఘటనలు జరగకుండా చూసుకునే బాధ్యత గణేష్ మండపాల అధ్యక్షులు, మరియు సభ్యుల




పైన ఆధారపడి ఉంటుందని అన్నారు.మున్సిపాలిటీ పాలకవర్గం తరపున వినాయక నిమజ్జనం రోజున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు నాయిని సంతోష్ , పరిమి సురేష్ , కిషోర్ నాయక్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ కలీల్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎమ్మార్వో శివరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్,హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్రి రాజు సురేష్ ,విద్యుత్ అధికారులు,అగ్నిమాపక అధికారులు,వివిధ గణేష్ మండలాల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పుడితే ..సగర్వంగా స్వాగతిద్దాం

**ఖానాపూర్, సూర్య మేజర్ న్యూస్ :**

ఆడబిడ్డ పుట్టిన కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. ఆ ఇల్లు వేడుకలకు నిలయం అవుతుంది. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం బేటి బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని చేపడుతుంది. అయితే ఖానాపూర్ పట్టణంలోని 11వ వార్డు ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళ శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బేటీ బచావో – బేటి పడావో కార్యక్రమాన్ని జిల్లా సంక్షేమ అధికారి మరియు నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వార్డు లోని ప్రాథమిక పాఠశాలలో మహిళలతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవగాహన సమావేశంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం పాల్గొని, మాట్లాడుతూ తల్లిదండ్రులు అందరూ ఆడపిల్లలను మగా పిల్లల వలె సమానంగా పెంచాలని అన్నారు. ఇంట్లో ఆడపిల్ల పుడితే ఆ ఇంట్లో మహాలక్ష్మి పుట్టినట్టే అని అన్నారు. ఈ మధ్య కాలంలో అని పోటీ పరీక్షల్లో మగ వారితో సమానంగా మహిళలు పోటీ పడుతున్నారు అని అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆడపిల్ల గొప్పదనాన్ని మహిళలకు వివరించారు. ఇందులో నాయకులు నాయిని సంతోష్, హస్పిటల్ సిబ్బంది పద్మ, పార్వతి, మెప్మా సిబ్బంది, కాలని మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## పేదల కష్టాల్లో పాలుపంచుకుంటా

**- రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొట్నాక తిరుపతి**

**జన్నారం, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్ :**



కూలినాలి చేసుకొని పొట్ట పోసుకొని పేదల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొట్నాక తిరుపతి అన్నారు. మంగళవారం జన్నారం మండలం పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలో గల బుడగ జంగాల కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీకి వచ్చిన కొట్నాక తిరుపతిని కాలనీవాసులు



ఘనంగా స్వాగతం పలికారు. కాలనీలో కలియతిరిగారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో బుడగ జంగాల కాలనీవాసుల ఇండ్లలోకి నీరు చేరుతుందని తెలియడంతో తాను వచ్చి పరామర్శించడం జరిగిందని కొట్నాక తిరుపతి అన్నారు.వాగు సమీపంలో ఉన్న ఇళ్ళకి ఎప్పటికైనా ప్రమాదం జరుగుతుందని ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దృష్టికి తీసుకెళ్లి మరోచోట ఇల్లు ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తరితగతిన సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం బుడగ జంగాల కాలనీవాసులు కొట్నాక తిరుపతిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సోహెల్, అజ్మత్ ఖాన్, ఉరే సాయికుమార్, మహమ్మద్ ఎజాజుద్దీన్, బొంతల చందు, పెంద్రం రాజేశ్వరరావు,నయీమ్ పాషా,ప్రసాద్, కోడి సృజన్,దాసరి తిరుపతి,మేకల అక్షయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

### ఎడతెరిపి లేని వర్షాలతో మండలం అతలాకుతలం

**జన్నారం, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్ :**

గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జన్నారం మండలం ప్రజలు రకరకాల ఇబ్బందులకు గురవుతున్నారు. జన్నారం మండలం లోని పలు గ్రామాలలో వర్షాల కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. రోటి గూడెం మహమ్మదాబాద్ గ్రామాల మధ్యగల రోడ్డుపై నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే తపాలపూర్ ఎస్సీ కాలనీలో నిలిచిన నీటిని జెసిబి సహాయంతో అధికారులు తొలగించారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నలభై గేట్లు ఎత్తడంతో గోదావరిలో నీరు నిండుకుండల ప్రవహిస్తుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా మండలాధికారులు ఎమ్మార్వో రాజమనోహర్ రెడ్డి, ఎండిఓ శశికళ, ఎస్సై గుండేటి రాజ వర్ధన్, ఎంపీవో జలంధర్లు ఆయా గ్రామాలను పర్యటించారు. వర్షాలు కురుస్తుండడంతో నీటి ప్రవాహంలోకి ఎవరు వెళ్ళవద్దని అలాగే తడిచిన స్తంభాలను తాకవద్దని దాంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. లోతొర్రె గ్రామంలో సైతం లచ్చు పొలంలో నిండా ఇసుక నింపడంతో ఏమి చేయాలో తోచక కన్నీరు పెట్టుకున్నారు. పలువురు కాంగ్రెస్ నాయకులు వెళ్లి నష్టపోయిన వారిని పరామర్శించి నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.



## పిహెచ్సిని సందర్శించిన డి టీ టీ ప్రోగ్రాం అధికారి

**- ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం సేవలు అందించాలి**



**ఇచ్చోడ,సెప్టెంబర్,03.సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని పీహెచ్సిని మంగళవారం డిటిటి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ సందర్శించారు.అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎప్పటికప్పుడే అప్రమత్తంగా ఉండాలని సీజనల్ మారిన పడకుండా చూడాలని అలాగే దుబార్



పేట్ గ్రామంలో వైద్య శిబిరాన్ని సందర్శించారు. వైద్యులను ఫీవర్ సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్‌ల పంపిణీ

**ఆదిలాబాదు,03సెప్టెంబర్,సూర్య మేజర్ న్యూస్**

కళ్లెం భూమారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా. కళ్లెం వెంకట రెడ్డి గారి జన్మదినం సందర్భంగా మంగళవారం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి గారు ,తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి డా. వెంకట రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం కుట్టు మిషన్ లు పలువురికి అందజేసి సేవాభావాన్ని చాటుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అతిధులను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. జన్మదిన వేడుకల పేరిట ఆడంబరాలకు పోకుండా ప్రజాసేవ చేస్తూ వారి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో గొప్పవిషయమని, ఇలాంటి సేవాకార్యక్రమాలు ముందు ముందు మరిన్ని చేపట్టాలని శ్రీకాంత్ రెడ్డి గారు ఆకాంక్షించడం జరిగింది. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు నల్ల నారాయణ రెడ్డి, ముడుపు మౌనిష్ రెడ్డి, నలిమెల నవీన్ రెడ్డి బిసి సంఘం అధ్యక్షులు చిక్కాల దత్తు, శివప్రసాద్ రెడ్డి విద్యాసాగర్ రెడ్డి, వినోద్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి రవి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మావల మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, వెంకటేష్, ఆదేలు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరాంపూర్ ఏరియా

### ఆగష్టు బొగ్గు ఉత్పత్తి 59 శాతం

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి బొగ్గు గనులు ఆగష్టు నెలలో 59శాతం ఉత్పత్తి సాధించాయని,ఇంచార్జి జీఎం శ్రీనివాస్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ గనులు ఆగస్ట్ నెలలో లక్ష ముప్పై నాలుగు వేల టన్నులకు గాను లక్ష పద్నాలుగు వేలు, ఉపరితల గనులు మూడు లక్షల ఇరవై వేల టన్నులకు గాను లక్ష ఏభై నాలుగు వేల టన్నుల ఉత్పత్తి సాధించాయని తెలిపారు. ఓసీలలో 53 శాతం ఓబీ వెలికితీయడం జర్గిందని, రోడ్డు, రైల్ ద్వార మూడు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు రవాణా జరిగింది అని,అధిక వర్షపాతం వలన ఉత్పత్తి తగ్గిందని పేర్కొన్నారు.సింగరేణి సంస్థకు సంబంధించిన శ్రీరాంపూర్ ఏరియా క్వార్టర్సులలో సింగరేణి ఉద్యోగులు ఎటువంటి ఆక్రమణలు చేయలేదని, ఇటీవల పలు పత్రికలో వచ్చిన వార్త అవాస్తవము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం సత్యనారాయణ, డీజీఎంలు అరవింద రావు,చిరంజీవులు,సీనియర్ పిఓ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు అంటేనే సాంప్రదాయాలకు పెట్టింది పేరు

**...ఆదివాసీ గిరిజన గ్రామాల్లో సాంస్కృతిక సాంప్రదాయాలతో బోడగా పండగ సంబరాలు అంబరాన్ని అంటాయి**

**సిరికొండ ,సెప్టెంబర్ 3 సూర్య మేజర్ న్యూస్:**

సాంస్కృతిక సాంప్రదాయాలకు పెట్టింది పేరు ఆదివాసీలు. ఏ పండగ చేసిన భక్తిశ్రద్ధలతో ఆదివాసీ గిరిజన గ్రామాల్లో బాగుండాలని ఆ గ్రామాలు బాగుండాలని ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకునే ఆదివాసీలు ప్రతి ఏట పొలాల పండగ రైతన్నలకు మొదట వచ్చే ఎద్దులను,ఆవులను,బసవన్నలను పూజిస్తూ కనువింపుగా అలంకరించి సాయంత్రం వేళ హనుమాన్ ఆలయం చెట్టు వాటిని ప్రదక్షిణలు చేయిస్తారు. అనంతరం ఆ పండగ చేసుకొని తెల్లవారుజామున ఆదివాసీ గూడాలలో తాండాలలో బోడగ పండగను మరింత ఘనంగా నిర్వహిస్తారు.



అందులో భాగంగా సిరికొండ మండల కేంద్రంతో పాటు కోసు పటేల్, గూడ సుంకిడి, రాయి గూడ, సూర్యాపేట, రీమ్మ, తిమ్మాపూర్, రాజంపేట, వాయిపేట్, జాకీర్ గూడా, తదితర ఆదివాసి గ్రామాలలో బొడగా పండగ రోజు తెల్లవారుజామునే లేచి



వెదురు బొంగు కర్రతో జంగేయ్ మాత్రారి జంగయ్ అంటూ కోకాల పలాస జంగయ్ అంటూ నినాదాలను ఓరెత్తించారు. గోండి భాషలో ఏలాంటి రోగాలు రాకుండా ఉన్న రోగాలన్నీ పోవాలని నినాదాలు చేస్తూ పండగను గ్రామ పొలిమేరలో అందరూ బాగుండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివాసీలంతా ఒకే దగ్గర అన్నము, గారెలు, గోధుమ రొట్టెలు వాటితో పాటు అనేక రకాలైన పిండి వంటలతో కూడిన అన్ని పదార్థాలను తీసుకొని ప్రకృతి నుంచి వచ్చిన ఓ పెద్ద టేకు ఆకులో వేసుకొని భోజనాన్ని ఆరగిస్తారు. ఇలా చేస్తే గ్రామమంతా సుఖసంతోషాలతో ఏలాంటి రోగాలు ప్రబలకుండా అందరూ బాగుంటారని ఆదివాసీలు నమ్ముతారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కొమరం రావుజి, దేవరి కుమరం జంగు బాబు, కొమరం యాదవ్ రావు, మహాజన్ కోరేంగా వాగు, కరాబారి కొమరం కోసే రావ్, లక్ష్మణ్ లింబరావ్, చందు, జంగు మారుతి, సూర్యభన్, శివకుమార్, ఆనంద్ రావు, రమేష్, గ్రామస్తులు వారి అతిథులు కలిసి చేస్తున్నారు.

**కాగజ్ నగర్ ఎఫ్ డిఓగా**

## బాధ్యతలు చేపట్టిన సుశాంత్ సుఖ్ దేవ్

**కాగజ్ నగర్, 3 సెప్టెంబర్, సూర్య మేజర్ న్యూస్:**



కాగజ్ నగర్ ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ (ఎఫ్ డిఓ)గా మంగళవారం బోబడే సుశాంత్ సుఖ్దేవ్ (ఐఎఫ్ఎస్) పదవీ బాధ్యతలు స్వీకరించారు.జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ నీరజ్ కుమార్ టిబ్రేవాల్ తో కలిసి డివిజన్ ఆఫీస్ కి చేరుకున్న ఆయనకు డివిజన్ పరిధిలోని ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## ఘనంగా బసవన్నల పండుగ



**ఇచ్చోడ, సెప్టెంబర్ 01 సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ఏటా పొలాల అమావాస్య సందర్భంగా జరుపుకునే బసవన్నల పండుగను ఇచ్చోడ మండలంలోని కొకస్ మన్నూర్ గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ పనుల్లో తమకు తోడుగా నిలిచే ఎడ్లను ఉదయమే చెరువులు, వాగులు, నదుల వద్దకు తీసుకెళ్లి స్నానం చేయించారు. ఇంటికి వచ్చిన తర్వాత వాటిని నూతన వస్త్రాలతో, అలంకరణ సామాగ్రితో అందంగా ముస్తాబు చేశారు.కుటుంబ సభ్యులంతా కలిసి పూజలు చేశారు. రోజంతా ఉపవాసం పాటించి తొమ్మిది రకాల నైవేద్యాలు తయారుచేసి పశువులకు తినిపించారు. అనంతరం ఉపవాసం విరమించారు. సాయంత్రం గ్రామదేవతల ఆలయాల వద్దకు ఎడ్లను తీసుకెళ్లి ఆలయాల చుట్టూ ప్రదక్షిణ చేయించి బసవన్నల పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో భోజనం పంపిణి



**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 3,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి నది సమీపంలోని మాతా శిశు ఆసుపత్రిలోని పేషెంట్లను రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వివిధ ప్రైవేట్ ఆసుపత్రులలో చేర్పించగా,మంగళవారం వారందరికీ స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో భోజనం పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

## వర్షం దాటికి కూలిన వృద్ధురాలి ఇల్లు.

**బజార్ హత్నూర్, సెప్టెంబర్ 03,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లాలో గత మూడు రోజులుగా జోరుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షం దాటికి బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన చిలుకూరి రుక్మా బాయి అనే వృద్ధురాలి ఇల్లు కుప్పకూలీ పూర్తిగా ధ్వంసం మై నిలువ నీడలేకుండా అయ్యింది.అందులో ఉన్న మొత్తం సామాగ్రి పనికి రాకుండా పోయినదని ఆమె వాపోయారు. కేవలం వృద్దాప్య పింఛన్ , ఈ ఇళ్ళు తప్ప ఆమెకు స్థిర,చర ఆస్తులు ఏమి లేవని అదికూడా కూలిపాయే, తన దీన స్థితికి ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె సహాయం కోసం ఎదురు చూస్తోంది.



## గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్**

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లాలో కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గునియా నీటి ద్వారా వచ్చే వ్యాధులు పైన తీసుకుంటున్న చర్యల పైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాళ్ల గురిజాల, భీమిని, నెన్నల్ ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యాధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆశా కార్యకర్తల దగ్గర నుండి వైద్యుల వరకు రోజువారీగా పర్యవేక్షణ చేయాలని, గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి, ఆరోగ్యం ఉపకేంద్రములను తెరిచి ఉంచి ఆరోగ్య కార్యకర్తలు అందుబాటులో ఉండాలి. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జ్వరాలు ఇతర వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలి, దోమలు పుట్టకుండా ప్రతి వారము ఇంటి చుట్టూ ఇంట్లో శుభ్రపరచుకోవాలి, నీరు వేడి చేసి చల్లార్చి త్రాగాలని, వైద్య ఆరోగ్య కార్యకర్తలు వైద్యులు చెప్పే సలహాలు పాటించాలి అవసరమున్నప్పుడు మట్టుకే బయటకు రావాలి అన్ని ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు చేయడానికి కిట్టులు మందులు అందుబాటులో ఉన్నాయని, వ్యాధులు ప్రబలకుండా తీసుకున్న చర్యల్లో భాగంగా గ్రామపంచాయతీ మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలి, ప్రజలలో నమ్మకాన్ని కలిగించాలి అత్యవసర పరిస్థితులలో 108,102 అంబులెన్స్ సర్వీస్ లను ఉపయోగించుకోవాలి, జిల్లాలోని రేపటి రెస్పాన్స్ టీం అన్ని సమయంలో అందుబాటులో ఉంటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ద్వారా అందిస్తున్న సేవల పైన సంతృప్తి వ్యక్తం పరచడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ నాయక్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ అనిల్ ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ కుమారస్వామి, వైద్య సిబ్బంది బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సేవ చేయడం అభినందనీయం

**ఇంద్రవెల్లి,సెప్టెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

సమాజ శ్రేయస్సును కోరుతూ వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మాజీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డోంగ్రే మారుతి పటేల్ అన్నారు. సోమవారం మండలంలోని మర్కగూడ గ్రామంలో సత్యాజీ ఫడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరుణ్ ఫడ్ జన్మదిన సందర్భంగా ఆదివాసీ గిరిజన మహిళ రైతులకు ఆర్గానిక్ ఎరువులతో పాటు డిస్ఇన్ ఫెక్ టెంట్ ల ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ మన ఎదుగుదలలో కీలక పాత్ర పోషించిన సమాజానికి తిరిగి సేవ చేయాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, తద్వారా సమాజంలోని పేద ప్రజలకు మేలు జరుగుతుందని సూచించారు. యువత సామాజిక సేవలో భాగస్వాములు కావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోడప భీంరావ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, పట్టణ అధ్యక్షులు ఎండీ జహీర్, మాజీ సహకార డైరెక్టర్ మోరే దిలిప్, ఫౌండేషన్ సభ్యులు ఫడ్ వికాస్, చోలే అరవింద్, తదితరులు పాల్గొన్నారు



నేటి దినపత్రిక సూర్య



### గణేష్ మండపాల నిర్వాహకులతో

# శాంతి కమిటీ సమావేశం

**బజార్ హత్నూర్,సెప్టెంబర్03,సూర్య మేజర్ న్యూస్**

బజార్ హత్నూర్ పోలీసులు మంగళవారం మండల కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులతో మరియు డీజే నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బోథ్ సిఐ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సిఐ మాట్లాడుతూ మండలంలోని అన్ని



గ్రామాల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.మండపాల నిర్వాహకులు చందాల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని ,చందాని వారికి తోచిన విధంగా ఇచ్చేవాటిని తీసుకోవాలని ఆదేశించారు.అలాగే ప్రజలకు ఇబ్బంది కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలి అన్నారు, అదేవిధంగా వినాయకుణ్ణి తీసుకు వచ్చేటప్పుడు వాహనాలను పరిశీలించి బాగున్న వాటిని తీసుకు వెళ్ళాలని సూచించారు.అలాగే మండపాల వద్ద కరెంట్ ఫిటింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి,ఎలక్ట్రిక్ పోల్స్ కి డైరక్ట్ గా కరెంట్ ను తీసుకోకూడదని,మండపాల వద్దకు పూజకు వచ్చే మహిళలను చూసి కొంటే పనులు చేయకూడదని అన్నారు.అలాగే తప్పకుండా మండపలవడ్డ రాత్రి కి ఇద్దరు వ్యక్తులు పడుకోవాలని అన్నారు.మండపాల వద్ద అసభ్యకరమైన పాటలు పెట్టకూడదు,ఎవరైనా అనుకోకుండా గొడవ చేస్తే కమిటీ సభ్యులు పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి,ఇమజ్జనం రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి అన్నారు.మరియు నిమజ్జనానికి వెళ్ళేటప్పుడు చిన్నపిల్లలను తీసుకువెళ్ళ కూడదని తెలిపారు,అలాగే మన దేశంలో హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనేవిధంగా ఉంటాం కాబట్టి అందరం కలసి మెలసి జరుపుకోవాలని గొడవలు జరగకుండా అందరూ కలిసి ఆనందంగా పండగ జరుపుకోవాలని అన్నారు.మండలవడ్డ ఎట్టి పరిస్థితుల్లో పేకాట అదరాదు, డిజే వాళ్ళు చిన్న బాక్స్ లు మాత్రమే పెట్టుకోవాలి, ఎక్కువ సౌండ్స్ పెట్టకూడదని తెలిపారు.ప్రతి ఊరి లో ఎన్ని గణేష్ లు ఉన్నాయి ,అవి ఏ రోజున నిమజ్జనం చేస్తారు అనే విషయాన్ని ,కమిటీ సభ్యుల ఇద్దరి ఫోన్ నంబర్ లు మా పోలీసు వారికి చెలియజేయాలని అన్నారు.నిమజ్జనం చేసేరోజు మద్యం సేవించి స్టెప్పులు వేయకండి అని తెలియజేశారు. ఈ సమావేశానికి మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులు,డీజే నిర్వాహకులు,హిందూ వాహిని సభ్యులు,ఎస్ఐ అప్పారావ్,పోలీసులు ఉన్నారు.

### ప్రభుత్వ భూమిలో బీఆర్ఎస్ పార్టీ నేత

## ఆక్రమించి నిర్మించిన ఆక్రణ కూల్చి వేత

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలోని సర్వేనెంబర్ 112లో రెండెకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి బీఆర్ఎస్ పార్టీ నేత సిల్వేరు నర్సింగం ఆనిర్మించిన ప్రహరీని రెవెన్యూ అధికారులు మంగళవారం రోజున కూల్చి వేశారు. మండల తహషీల్దార్ జ్యోత్స్న ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదిలక్ష్మి,సిబ్బంది సూరం ప్రసాద్ లు అక్కడికి వెళ్లి ఆక్రమిత భూమి చుట్టూ నిర్మించిన ప్రహరీని పరిశీలించారు.ప్రభుత్వ భూమిని ఆక్రమించిన సదరు నర్సింగం ప్రహరీ నిర్మి స్తున్నారనే సమాచారం మేరకు జేసీబి సహాయంతో ప్రహరీని కూల్చివేసినట్లు తెలిపారు.ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.



### ఎస్ సి రిజర్వేషన్లు లో

## క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయాలి

### - రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్దార్థ్

**ఇచ్చోడ,సెప్టెంబర్,03 సూర్య మేజర్ న్యూస్ :**

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో దళిత వికాస్ సమితి ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానం అమలు చేయాలని కోరుతూ దళిత వికాస్ సమితి ఆధ్వర్యంలో ఈనెల 1 నుండి అదిలాబాద్ పట్టణంలో ప్రారంభమైన దళిత సమన్వయ పాదయాత్ర ఇచ్చోడకి చేరుకుంది ఈ సందర్భంగా



దళితులతో సమావేశం నిర్వహించి 70 సంవత్సరాలుగా అమలవుతున్న ఎస్సీ రిజర్వేషన్ల వలన మూడు శాతం మంది దళితులు సంపన్నులుగా ఎదిగారు వీరి కుటుంబాలతో ఇప్పటి వరకు రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారు కుటుంబంలో ఇప్పటివరకు పొందని కుటుంబాలు వీరితో పోటీ పడలేకపోతున్నాయి, ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు కేంద్ర మంత్రులు ,మంత్రులు, ఎంపీ ఎమ్మెల్యేలు గా ఐఏఎస్ ఐపీఎస్ అధికారులకు వారి పిల్లల కూడా రిజర్వేషన్ వర్తింపు చేయడం వలన. ఎంత వరకు సమంజసం, ఎస్సి రిజర్వేషన్ ఫలాలు పేద దళితులకు అందినప్పుడే రిజర్వేషన్లకు అర్థం ఉంటుంది, ఎస్సీ రిజర్వేషన్లను క్రిమిలేయర్ విధానాన్ని దళితుల్లో సంపన్న వర్గం వ్యతిరేకించడం అంటే దళితుల పేదల నోటి కాడి నుండి బువ్వ లాక్కున్నట్టే ఎస్సీ రిజర్వేషన్ల వల్ల ఆర్థికంగా ఎదిగి వారి పిల్లలకు ఎస్సీ రిజర్వేషన్లు వదులుకొని ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మరియు ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు గోపీనాథ్ తమ పిల్లలకు ఎస్సీ రిజర్వేషన్స్ వదులు కున్నట్టుగానే దళిత సంపన్న వర్గాలు వారి పిల్లలకు రిజర్వేషన్ వదులుకోవాలని ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానం అమలు చేస్తూ పార్లమెంటులో చట్టం చేయాలని ప్రధాని నరేంద్ర మోడీని కోరుతున్నాను తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కిన్నెర సిద్ధార్థ్, జిల్లా అధ్యక్షులు కొల్లూరి వినోద్, కొత్తూరు మల్లేష్ ,మచ్చ నాగేష్, ప్రవీణ్ ,లక్ష్మణ్ పాల్గొన్నారు.

### పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### - కొండు బానేష్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి, వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలి ఎకరాకు 30 వేల నష్టపరిహారం ఇవ్వాలి. ఈ తీవ్ర ముప్పు నుండి రైతులు, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. నీట మునిగిన వాణిజ్య ఆహార పంటల దిగుబడులు బాగా తగ్గిపోయో పరిస్థితి ఉన్నందున నీట మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి, పంట నష్టానికి రూ,15-20 వేల వరకు నష్టపరిహాన్ని వాస్తవ సాగు దారులకే ఇవ్వాలి, క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని, తక్షణమే రైతులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరారు.




### నూతనగా బాధ్యతులు చేపట్టిన ఇరిగేషన్ సి.ఈ.కి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవో నాయకులు



**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 3,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లాకు కొత్తగా బదిలీపై వచ్చిన శ్రీనివాస్ సి ఈ ఇరిగేషన్‌ను మంగళవారం టీఎన్జీవో అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు శివప్రసాద్,ఈ.ఈ విష్ణు,రోశయ్య ,ముత్తయ్య,సంపత్, తదితరులు పాలుగోన్నారు.

# ప్రతి గ్రామం,వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి బీజేపీ సభ్యత్వ నమోదు


### - బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి.

**మంచిర్యాల టౌన్,సెప్టెంబర్ 3,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు




రఘునాథ్ వెరబెల్లి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ప్రతి అయిదు సంవత్సరాలకు ఒక్క సారి జరిగే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఢిల్లీ బీజేపీ కేంద్ర కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ప్రారంభించారు అని తెలిపారు.త్వరలో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం,వార్డులో బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసింది అని అన్నారు.త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు,రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక్క పునదిలాగా ఉపయోగ పడుతుంది అని తెలిపారు.బీజేపీ పార్టీ ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ అని గతంలో కంటే ఈ సారి భారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు.ప్రజలు కూడా బీజేపీ పార్టీలో సభ్యత్వం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం పొందటానికి 8800002024 నంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎనగందుల కృష్ణ మూర్తి, రజనీష్ జైన్,దుర్గం అశోక్,పట్టి వెంకట కృష్ణ, జోగుల శ్రీదేవి,బోద్దున మల్లేష్,కోడి రమేష్, బద్రి నాయక్,మధవరపు వెంకట రమణ రావు, బొలిషేట్టి అశ్విన్,మాసు రజినీ,చిలుముల శ్రీకృష్ణ దేవరాయలు,వంగపల్లి వెంకటేశ్వర్ రావు,గోపతి రాజయ్య,శైలెందర్ సింగ్,గడ్డం స్వామి రెడ్డి,జాడి తిరుపతి,మంత్రి రామన్న, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారులకు అందించాలి

## - జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్

**మొదటి పేజీ తరువాయి...**

అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో శాఖల వారీగా జరుగుతున్న పనుల పురోగతిపై సమీక్షించారు.విద్యాశాఖలి పరిధిలో జిల్లాలో అన్ని ప్రభుత్వ యాజమాన్యాల కింద 1 వేయి 269 పాఠశాలలు ఉన్నాయని, ఇందులో 311 మంది షెడ్యూల్డ్ కులాల ఉపాధ్యాయులు పని చేస్తున్నారని, షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల కొరకు జిల్లాలో బెస్ట్ అవైలబుల్ పథకం క్రింద రెండు పాఠశాలలలో ప్రవేశాలు కల్పించడం జరిగిందని, షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల కొరకు 1 కోటి 65 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ వివరించారు.వైద్య-ఆరోగ్యశాఖలి పరిధిలో జిల్లాలో 6 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 118 ఉప కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని, జిల్లాలో ప్రజల సౌకర్యార్థం 676 పడకలు ఉన్నాయని, 10 ఆర్. బి. ఎస్. కె. వాహనాలు పని చేస్తున్నాయని, జాతీయ ఆరోగ్య పథకం కింద ఉద్యోగాలలో స్థానికులకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం వివరించారు.రెవెన్యూ శాఖలి ఆధ్వర్యంలో జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల కుటుంబాలలో 2 వేల 424 మంది లబ్ధిదారులకు 5 వేల 880 ఎకరాల భూమిని వివిధ దశలలో లావుని పట్టాలు జారీ చేసి వారు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు వివరించారు.షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖలి ఆధ్వర్యంలో జిల్లాలోని 7 వసతి గృహాల ద్వారా 408 మంది విద్యార్థిని, విద్యార్థులు చదువుకుంటున్నారని, 3 పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల ద్వారా షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు వసతి కల్పించి విద్యా బోధన చేయడం జరుగుతుందని, విద్యార్థుల కొరకు 1 కోటి 41 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. అంతర్ కులాల వివాహము చేసుకున్న 76 జంటలు తమ వివరాలు నమోదు చేసుకోవడం జరిగిందని, ఇప్పటివరకు 11 గంటలకు ప్రోత్సాహకం అందించడం జరిగిందని తెలిపారు. దళిత బస్తీ పథకం ద్వారా 3 ఎకరాల చొప్పున 60 మంది లబ్ధిదారులకు 136 ఎకరాల భూమి పంపిణీ చేయడం జరిగిందని, దళిత బంధు పథకం ద్వారా జిల్లాలో 177 మంది లబ్ధిదారులకు 17 కోట్ల 70 లక్షల రూపాయలు అందించడం జరిగిందని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సజీవన్ వివరించారు.షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అభివృద్ధిలో భాగంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం క్రింద 11 వేల 946 కుటుంబాలకు పని కల్పించడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం వివరించారు.జిల్లాలోని 335 గ్రామపంచాయతీలలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల హ్యాబిటేషన్లలో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని, ఆయా గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ వివరించారు. మున్సిపాలిటీల పరిధిలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల వార్డులలో అంబేద్కర్ సొసైటీల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్లు వివరించారు.జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2020 నుండి 2023 వరకు వివిధ పోలీసు స్టేషన్లలో 76 కేసులు నమోదు కాగా వాటిపై విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందే విధంగా కృషి చేస్తున్నామని డి. ఎస్. పి. వివరించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారుల సమన్వయంతో షెడ్యూల్డ్ కులాల కుటుంబాల వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు సకాలంలో అందించడంతో పాటు బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ ను జిల్లా కలెక్టర్, ఎస్. పి., అదనపు కలెక్టర్లు, జిల్లా అటవీ శాఖ అధికారి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు, కాసబోయిన సురేష్, డి. ఎస్. పి. లు సదయ్య, కరుణాకర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కూలిన వంతెన



### ... నిలిచిన రాకపోకలు

**తిర్యాణి,03సెప్టెంబర్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కైరిగూడ ఓపెన్ కాస్టు నుంచి ఉల్లిపిట్ట గ్రామంకు వెళ్లే దారిలో ఉన్న వాగుపై నిర్మించిన బ్రిడ్జి గత కొన్ని రోజులుగా కురుస్తున్నా వర్షాలతో వచ్చిన వరద నీటితో కూలిపోయింది. గత రెండు ఏళ్ల క్రితం ఓసీ విస్తరణలో భాగంగా బాగును దారి మళ్లించి నూతనంగా సింగరేణి యాజమాన్యం బ్రిడ్జి నిర్మాణం చేపట్టింది. కాగా కైరిగూడ ప్రాజెక్టు మీదుగా జెండాగూడ, ఉల్లిపిట్ట , దంతన్పెల్లి, చిర్రకుంట, ఆసిఫాబాద్ గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయియి. కాగా వంతెన తెగిపోవడంతో కైరిగూడ ఓపెన్ కాస్టు నుంచి పక్కనే ఉన్న ఉల్లిపిట్ట, చిర్రకుంట గ్రామాలకు వెళ్ళలంటే దాదాపు 40 కిలో మీటర్లు మేర అధికంగా ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది.. సింగరేణి యజమాన్యం స్పందించి వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## చుక్కలదుప్పిని చంపిన వారిపై కేసు నమోదు

### ..14 రోజులు రిమాండ్

**సిర్పూర్ (టి) సెప్టెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

సిర్పూర్ (టి)రేంజ్ పరిధిలో గల భూపాలపట్నం గ్రామంలో చుక్కల దుప్పిని వేటాడి చంపిన వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి వారికి 14 రోజులపాటు రిమాండ్ విధించినట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. అటవీ శాఖ అధికారుల వివరాల ప్రకారం భూపాలపట్నం గ్రామానికి చెందిన ,జెల్లా శ్రీనివాస్,కోట శంకర్, నూకల శ్రీనివాస్ ,బూరం రమేష్, కాషా బోయిన సత్తయ్య అనే వ్యక్తులు, 31.8.24 నాడు చుక్కలదొప్పిని వేట కుక్కలతో వేటాడిన, కేసులో అటవీ శాఖ అధికారులు వారిని అదుపులో తీసుకొని విచారించగా వారు తప్పును ఒప్పుకోగా, అటవీ



శాఖ అధికారులు కేసు నమోదు చేసినారు,. 03.09.2024 నాడు నిందితులను సిర్పూర్ కోర్ట్ జడ్జి ముందు హాజరుపరచగా వారికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు వారు పేర్కొన్నారు. అడవి జంతువులను వేటాడిన అటవీ సంపదలను దొంగలించిన కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## ఇంటింటికి డ్రై డే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది.

**వాంకిడి సెప్టెంబర్ 3.సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని ఇందాని గ్రామపంచాయతీ పరిధిలో గల చించోలి గ్రామంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైడే ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించారు. నీటి నిల్వతో దోమలు వ్యాప్తి చెందుతాయని, తద్వార జ్వరాలు విజృంభిస్తాయని తెలిపారు. వర్షా కాలంలో తీసుకునే ఆహారం పట్ల జాగ్రత్తగా ఉండాలని వేడి ఆహార పదార్థాలను తీసుకోవడం మంచిదని. వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యంగా ఉండకూడదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పెందుర రవిదాస్, ఏఎన్ఎం కాంత, ఆశ కమల పాల్గొన్నారు.



## బుద్ధ విహార్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి

**వాంకిడి సెప్టెంబర్ 3.సూర్య మేజర్ న్యూస్.**

మండల కేంద్రంలో బుద్ధ విహార్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ భారతీయ బౌద్ధ మహాసభ,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్ కు వినతి పత్రం అందజేశారు. మండలంలో వేల సంఖ్యలో చదువుకున్న




యువకులు గ్రంథాలయాలు అందుబాటులో లేక పోటీ పరీక్షల సమయంలో ఇబ్బందులు పడుతున్నారని, అంబేద్కర్ భవనాల పేరుతో గ్రంథాలయ భవనాలు మంజూరు చేయాలని కోరారు. మండలంలోని ఖమాన, సరాండి, కనర్గం, వాంకిడి కలాన్, వాంకిడి ఖుర్ద్ గ్రామాలకు గత నాలుగు సంవత్సరాల క్రితం అంబేద్కర్ భవనాలు మంజూరు అయినప్పటికీ నిధులు మంజూరు చేయడం లేదని వినతి పత్రం ద్వారా తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్, బౌద్ధ సంఘం అధ్యక్షుడు విలాస్ ఖోబ్రగడే. నాయలకులు విజయ్ ఉప్రే, శ్యాంరావు, సందీప్, ప్రతాప్, ప్రశాంత్, మహేష్, గంగుబాయి,తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా ఉచిత వైద్య శిబిరం

**ఖానాపూర్,03సెప్టెంబర్,సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలోని ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారన్న విషయమై మంగళవారం రోజున ఖానాపూర్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధులకు గురి కాకుండా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశమన్నారు. ఇందులో కౌన్సిలర్ పరిమి లత సురేష్ , డాక్టర్లు సంతన్ రెడ్డి, చందన, ఎచ్.ఈ.ఓ సుధాకర్, సి.యు.ఓ రాజు, హాస్పిటల్ సిబ్బంది పద్మ, పార్వతి, ఆశావర్కర్లు , మెప్మా అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు పెన్షన్ బ్యాంకులో
# ప్రత్యేక కౌంటర్ ద్వారా ఇవ్వాలి

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 03, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పరిధిలో ఆసరా పెన్షన్ దివ్యాంగులాకు పెన్షన్ బ్యాంకులో కానీ ప్రత్యేక కౌంటర్ ద్వారా గాని ఇవ్వాలి అని డిఆర్డిఏ కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా అమ్మ వికలాంగుల సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పందుల రవి, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు మారపల్లి నరేష్ మాట్లాడుతూ..అందరికీ ఆసరా పెన్షన్ పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇవ్వడం జరుగుతుంది. దీని ద్వారా దివ్యాంగులకు, వృద్ధులకు చాలా ఇబ్బంది అవుతుంది అని, పోస్ట్ ఆఫీస్ లోపటికి వెళ్లాలంటే మెట్లు ఎత్తుగా ఉండటం వల్ల వికలాంగులు వయోవృద్ధులు మెట్లు ఎక్కలేక నానా అవస్థలు పడుతున్నారని, కనీసం ఇక్కడ మంచినీటి సౌకర్యం కూడ లేదు, వర్షం వస్తే కనీసం తడవకుండా ఉండడానికి షెడ్ కూడా లేదని, ఇక్కడ సమస్యలపై అధికారులకు చాల సార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు, దీనిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకో లేదు అని అన్నారు, మాపై దయ చూపి మా సమస్యను వెంటనే పరిష్కరించాల్సిందిగా అధికారిని కోరారు, ఈ కార్యక్రమంలో పోతన వేణి రవికుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, శ్రీనివాస్, దుర్గయ్య, చందు, అక్బర్, శ్రావణ్, లతా రాణి, అజ్జు, శ్రీనివాస్, నరేష్, వెంకన్న, పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆహారము పంపిణీ

**బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 3 సూర్య మేజర్ న్యూస్,**

బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు ఆహారం పంపిణీ చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, ఆహార దానం కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ సేవకులు ఈగురపు భాస్కర్, బొజ్జపల్లి మహేందర్ పోతురాజుల తిరుపతి, కాడపాక మహేందర్, వినయ్, కిషోర్,మల్లేష్,డాక్టర్ లు ఆసుపత్రి సిబ్బంది, మీడియా సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.



## వర్షాలకు ఇల్లు కూలిపోయిన బాధితులకు అమ్మానాన్న ఫౌండేషన్ చేయూత

**లోకేశ్వరం,సెప్టెంబర్ 3,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం హవర్గా గ్రామంలో భారీ వర్షాలకు ఇల్లు పూర్తిగా కూలిపోయి కట్టు బట్టలతో,ప్రాణాలతో బయటపడ్డ వడ్నాల భుమన్న కుటుంబానికి మా అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ యం. ఆంజనేయులు ఒక నెలకు సరిపోయే నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగింది.అనంతరం ఆంజనేయులు మాట్లడుతూ ఇల్లు పూర్తిగా కూలిపోయి ఆదరణ కోల్పోయిన పేద కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోని పక్కా ఇల్లు మంజూరు చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మురళి,మహేందర్ రెడ్డి,శ్రీరాములు,పోశెట్టి,శ్రీకాంత్,శంకర్,గంగన్న తదితరులు పాల్గొన్నారు.



## బాల సాహిత్య పుస్తకాల వలన విద్యార్థుల్లో పుస్తకపఠనాసక్తి పెరుగుతుంది - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ సెప్టెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్**

బాల సాహిత్య పుస్తకాల వలన విద్యార్థుల్లో పుస్తకపఠనాసక్తి




పెరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.మంగళవారం సాయంత్రం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో రూమ్ టూ రీడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంచార పుస్తక వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. సంచార వాహనంలో చదవడానికి అందుబాటులో ఉంచిన పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఈ వాహనం పాఠశాలలు, అంగన్వాడీలు, గ్రామాలలోని ముఖ్య కూడళ్ల వద్ద పుస్తక పఠనంపై అవగాహన కల్పిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, విద్యానైపుణ్యాలు పెంచుకోవాలని కోరారు. విద్యార్థుల పుస్తక పఠన సామర్థ్యం పెంచడానికి కృషి చేస్తున్న రూమ్ టూ రీడ్ సంస్థను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిఆర్వో భుజంగ్ రావ్, డిఈఓ రవీందర్ రెడ్డి, రూమ్ టు రీడ్ జిల్లా ఇంచార్జి రవి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నక్కలవాడ బ్రిడ్జి పునర్నిర్మాణం కు ప్రతి పాదనలు - తుల శ్రీనివాస్ మాజీ ఎంపీపీ బోథ్

**బోథ్, సెప్టెంబర్ 3,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కంటేగాం,బాబెర తండా, మర్లపల్లి గ్రామాలలో పర్యటించి భారీ వర్షానికి నిరుపేద కుటుంబం దత్తు ఇల్లు పూర్తిగా కూలినందున తక్షణమే ఆర్థిక సహాయం కింద రూపాయలు 5000 ఇచ్చి ఆదుకున్నారు.వారికి ధైర్యం చెబుతూ వెంటనే స్థానిక తహసిల్దార్ తో మాట్లాడి ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారాన్ని తక్షణమే చెల్లించాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం నక్కలవాడ వాగు వద్దకు వెళ్లి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నేతృత్వంలో బ్రిడ్జి యొక్క ప్రతిపాదనలు పంపడం జరిగిందని. త్వరలోనే పనుల నిర్మాణము చేపట్టుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, బొడ్డు శీను, దేవేందర్ రెడ్డి, ఆడే బాబు సింగ్, కాశినాథ్, సురేష్ సర్పంచ్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డు లేక రుణమాఫీ వర్తించని రైతుల వివరాల సేకరణ

**కుబీర్,సెప్టెంబర్ 03,సూర్య మేజర్ న్యూస్**


కుబీర్ రైతు వేదికలో కుబీర్,బెల్గాం,దార్ కుబీర్ గ్రామాలకు సంబంధించిన రేషన్ కార్డు లేనటువంటి వ్యవసాయదారుల పూర్తి వివరాలను నోడల్ ఆఫీసర్ చరణ్,అగ్రికల్చరల్ ఆఫీసర్లు యోగేష్,మహేష్, జగదీశ్వర్,శివ,నారాయణ ఆన్లైన్ చేసి అప్లోడ్ చేయడం జరిగిందని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ముధోల్ నియోజకవర్గ డైరెక్టర్ సాప పందరి తెలియజేశారు.అలాగే అక్కడ ఉన్న నిరక్షరాస్యులైన రైతులకు పత్రములను రాసి సహకరించారు.అనంతరం అగ్రికల్చరల్ ఆఫీసర్లు కూడా వ్యవసాయదారులకు పూర్తి అవగాహన కల్పిస్తూ వారి అనుమానలను తీరుస్తూ రైతుల పని పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయదారులు కొండన్ బాబు, గంగాధర్,మహాలింగి పోశెట్టి,సిరిపెల్లి లక్ష్మణ్,పలువురు వ్యవసాయదారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**కాగజ్ నగర్, సెప్టెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్:**

సిర్పూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గూటికి పలువురు బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు,కార్యకర్తలు చేరికయ్యారు.వారికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గజ్జెల సురేష్ - జయ లక్ష్మి మాజీ ఎంపీటీసీ (ఇట్యాల) అధ్వర్యంలో పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో దేహగాం మండలంలోని ఇట్యాల,రాళ్లవాగు,బోర్ల కుంట, కోత్ మీర్,గొర్రె గుట్ట గ్రామాలనుండి పలువురు మాజి ఎంపీపీలు, తాజా మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యువకులు పలువురికి కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## ఐఎన్టియుసి ఎస్& పీసి పిట్ కమిటీ ఎన్నిక

**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 3, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రిలోని ఎస్&పిసి విభాగంలో ఐఎన్టియుసి నూతన పిట్ కమిటీని ఎన్నుకుని ఎన్నికైన సభ్యులతో మంగళవారం ఏరియా సెక్యూరిటీ అధికారి రవి తో పరిచయ కార్యక్రమం నిర్వహించామని యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య తెలిపారు. ఈ సందర్భంగా దేవి భూమయ్య మాట్లాడుతూ నూతన యూనియన్ పిట్ కార్యదర్శిగా కెఆర్ సంపత్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా చంద్రగిరి మురళి ఎన్నికయ్యారని తెలిపారు. అదేవిధంగా షిఫ్టుల




ఇంచార్జ్ లను, పిట్ కమిటీ సభ్యులను కూడ ఎన్నుకుని నూతనంగా ఎన్నికైన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. యాజమాన్యానికి, సెక్యూరిటీ సిబ్బందికి వారధిగా ఉంటూ విభాగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు యాజమాన్యంతో సమస్యలపై సామరస్య సంప్రదింపులతో పరిష్కరించాలని సూచించారు. అనంతరం నూతన పిట్ కార్యదర్శి కెఆర్ సంపత్ మాట్లాడుతూ ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ, సెక్యూరిటీ సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ కు, యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్యకు, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లకు, సెక్యూరిటీ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్, కేంద్ర కమిటీ సభ్యులు జగన్నాధ చారి, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు చెప్పిన మారని తీరు

**రెబ్బెన ,సెప్టెంబర్ 03,సూర్య మేజర్ న్యూస్**

రెబ్బెన మండల కేంద్రానికి వెళ్లే మార్గంలోని నంబాల గ్రామ జెడ్.పి. రోడ్డుపైన రాకపోకలు చేస్తున్న ప్రజలకు రోడ్లపై నిలిచి ఉన్న పశువులు, వ్యవసాయ పని ముట్లతో ప్రజలు ఇబ్బందులు పాలవుతున్నారు. రాత్రి వేళల్లో కూడ రోడ్లపై వస్తున్న పశువుల వలన నిత్యం ప్రమాదాల భారిన పడుతున్న అధికారులు హెచ్చరిస్తున్న మారని తీరు. ఒక వైపు ఈ బాధ ఉంటే మరోవైపు వెలుగని వీధి దీపాలు, వీధి కుక్కల బెరద ఎటు చూసిన ప్రమాదాలే ఉండటంతో ఏ వైపు నుండి ప్రమాదాలు జరుగుతాయో అని భయం భయంగా గ్రామ ప్రజలు. గ్రామ పంచాయతీ వారు వెంటనే స్పందించి ప్రజలు ఎదుర్కోంటున్న బాధలను తీర్చాలని కోరుతున్నారు.

